అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 19 మార్చి 2023



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణం మూడో వార్డులో శనివారం అనారోగ్యంతో ఇటీవలే మరణించిన ఆకారపు ఎల్లయ్య కుటుంబాన్ని సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి భిక్షపతి, బూడిద ఐలయ్య, బూడిద భాష, బూడిద శ్రీను,బూడిద వెంకటేశ్, బూడిద రాజు, బూడిద శ్రీకాంత్, మోత్కుపల్లి రాము, బూడిద కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



గౌడన్నల ఆర్థికసాయం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన బత్తిని బాలయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం గౌడ కులస్తులు అందరూ కలిసి దశదిన కర్మ జరిపించేందుకు రూ.13 వేల ఆర్థికసాయాన్ని మృతుని కుమారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, గౌడ కులస్తులు పాల జమ్మయ్యగౌడ్, పాల సత్తయ్యగౌడ్, కొండం వెంకటేశ్‌గౌడ్, మార్క ఆంజనేయులుగౌడ్, కొండం బాలయ్యగౌడ్, పాల రమేష్‌గౌడ్, పాలహరీశ్‌గౌడ్, పాల బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు.



స్పిల్‌వే పనులు ఈ ఏడాదన్న పూర్తయ్యేన..?

- రూ.20 కోట్ల వ్యయంతో సాగర్ స్పిల్వే పనులు
- నిపుణుల సూచనల మేరకు పనులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

లక్షలాది ఎకరాలకు సాగునీరందిస్తూ అన్నదాతల పాలిట జీవనధారగా విరాజిల్లుతున్న నాగార్జునసాగర్ జలాశయం మన తెలుగు రాష్ట్రాలకు మకుటాయమానం. రెండు తెలుగు రాష్ట్రాల ఐదు జిల్లాల్లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు నాగార్జునసాగర్. దీని ద్వారా నల్లగొండ, ఖమ్మం, కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని వేలాది గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలకు సాగు, తాగునీరు అందించడంతో పాటు విద్యుత్‌ను అందిస్తుంది. ఇలాంటి మహత్తరమైన ప్రాజెక్టు స్పిల్ వే గత దశాబ్దకాలంగా మరమ్మతులకు గురవుతోంది. గతంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసినా నాణ్యత ప్రశ్నార్థకంగా మిగిలింది.

తరచూ దెబ్బతింటున్న స్పిల్‌వే

నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వే దశాబ్దకాలంగా దెబ్బతింటుంది.2009లో వచ్చిన భారీ వరదనీటికి స్పిల్‌వే కొన్ని చోట్ల దెబ్బతినడంతో 2010లో అప్పటి ప్రభుత్వం కోట్ల రూపాయలను విడుదల చేసింది. దీంతో ఎన్ఎస్పీ అధికారులు తిరిగి పనులు చేపట్టారు. కానీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో 2011లో వచ్చిన కొద్దిపాటి వరద నీటికి మరలా స్పిల్ వే దెబ్బతిన్నది. మళ్లీ ఇప్పుడు మరమ్మత్తులు మొదలయ్యాయి బకెట్ పోర్షన్ మరమ్మత్తుల తో పాటు అప్రోచ్ రోడ్డుకు ప్రభుత్వం 19.99 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. స్పిల్ వే పనులను స్వప్న కంపెనీ టెండర్ను దక్కించుకొని పనులు



మొదలు పెట్టడం జరిగింది. ప్రస్తుతం స్పిల్వే దిగువన ఉన్న బకెట్ పోర్షన్లో నీటిని మోటార్ల సహాయంతో బయటకు తోడి అక్కడ ఏర్పడిన గుంతల కొలతలను తీసుకొని గత వారం నుండి పనులను చేపట్టారు.



జూన్ చివరి నాటికి స్పిల్‌వే పనులు పూర్తి చేస్తాం
ఎన్ఎస్పీ ఎస్ఈ- ధర్మానాయక్



2019, 20 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని అప్పటి నుండి వరద ప్రవాహం అనుకోని రీతిలో వరదలు రావడంతో పనులను చేపట్టలేకపోయామన్నారు. ఈ సీజన్లో స్పిల్వే పనులను జులై చివరివరకు త్వరగతిన స్పిల్వే పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఒక్కొక్క బ్లాకు ఐదున్నర నుండి ఆరు మీటర్ల వరకు, 11, 12, 19 బ్లాకులైతే 15,20 మీటర్ల వరకు గుంతలు పడ్డాయాని తెలిపారు. 2021,2022 సంవత్సరంలో వేసిన అంచనా వ్యయం ప్రకారం నిర్మాణ పనులను చేపట్టారు. పునః పరిశీలించి పిదప అంచనా వ్యయం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు పటిష్టమైన నిర్మాణం చేపడతామని తెలిపారు. అనంతరం స్పిల్వే పనులను పరిశీలించారు.

'డబుల్' ఇండ్ల దరఖాస్తుల పునర్‌పరిశీలనకు సమయమివ్వాలి

నవతెలంగాణ-భువనగిరి

డబుల్ బెడ్ రూమ్‌ల కోసం శనివారం ప్రకటించిన లిస్టులో అర్హులు కాని వారిని అర్హులుగా ప్రకటించారని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లను ఇవ్వాలని, వారి దరఖాస్తులను తిరిగి పరిశీలించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు.శనివారం అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన అర్హులైన నిరుపేదలను గుర్తించకుండా అనర్హులను గుర్తించడం ఎంతవరకు సబబు అన్నారు.దరఖాస్తులు తిరిగి పరిశీలన చేసేందుకు మూడు రోజుల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన లబ్ధిదారుల ఒత్తిడి మేరకు హైదరాబాద్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న సందర్భంలో పోలీసులను పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేసి ప్రజల గొంతులు నొక్కుతున్నారన్నారు.అధికారులు ఉద్దేశపూర్వకంగానే 10 గంటలకు ప్రక్రియ ప్రారంభించి మూడు గంటల వరకు సమయం



ఇచ్చి రేపు ఆదివారం కాబట్టి ఎవరూ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే హడావిడి చేసి అనర్హులను లబ్దిదారులుగా ప్రకటించడం దారుణ మన్నారు.ప్రతి వార్డుకు 150 చొప్పున ఇండ్లను ఇవ్వాలని మీరు కట్టినటువంటి 444 ఇండ్లు భువనగిరి పట్టణ ప్రజలకు సరిపోవని ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీఆర్ఎస్‌వారు లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు.వెంటనే అర్హులకు ఇండ్లు కేటాయించాలని, లేనిపక్షంలో ప్రజలను తీసుకెళ్లి తామే ఆ గృహాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

లెఫ్టినెంట్ కల్నల్ వీబీరెడ్డికి పలువురి నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత సైన్యానికి చెందిన చీతా హెలికాప్టర్ కుప్పకూలిన ప్రమాదంలో పైలట్ లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్, డాక్టర్ కుడుదుల నగేష్ మృతుని కుటుంబసభ్యులకు శనివారం ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీబీరెడ్డి మృతి తీవ్రదిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.సైన్యంలో ఎన్డీఏ స్థాయి నుంచి అధికారి స్థాయి వరకు ఎదగడం ఆయన అంకితభావానికి, దేశభక్తికి నిదర్శనమన్నారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధగాని హరిశంకర్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, జనగాం ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు, గూడూరు నారాయణరెడ్డి,కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి ఉన్నారు.

రేషన్‌షాప్ డీలర్లతో అదనపు కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రేషన్‌షాప్ డీలర్లతో శనివారం కలెక్టరేట్ మందిరంలో కలెక్టరు (పౌరసరఫరాలు) వారి అధ్యక్షతన రేషన్ షాపు డీలర్లతో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రేషన్ షాపులలో రేషన్ డీలర్లకు ఆదాయం పెంపొందించుటకు గాను ప్రభుత్వం వారు తీసుకున్న చర్యలలో భాగంగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారి ద్వారా పలు రకాల సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.అందులో ప్రీమియం అకౌంట్ తెరవడం,ఆధార్ అప్‌డేట్, పాన్‌కార్డు సేవలు, ఇన్సూరెన్స్, సేవలు, బ్యాంక్ లావాదేవీలు, ఇతర సేవలలో ఉన్నాయన్నారు.దీనిద్వారా జరుపబడిన ప్రతి లావాదేవీలో సదరు డీలరుకు కమీషన్ అందజేయబడుతుందన్నారు.ఒకవేళ క్యాంపులు నిర్వహించినట్టయితే సదరు డీలరుకు కమీషన్ అందజేయబడుతుందన్నారు.రేషన్ డీలర్లకు ఆదాయం పెంపొందించబడుతుందన్నారు.రేషన్ డీలర్లకు ఈ విషయంలో పోస్టల్ డిపార్ట్మెంట్ వారు అవగాహన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ డీపీఎం శ్రావణి, పోస్టల్ ఏరియా మేనేజర్ వెంకట్‌రావు, జిల్లాలోని రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని తాజ్పూర్ గ్రామంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు, మహిళా సంఘాల సభ్యులకు, బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు.స్టేట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మంజుశర్మ, రీజినల్ మేనేజర్ విజయసారథి లు మాట్లాడుతూ బ్యాంక్ అందజేస్తున్న ఎస్‌బీఐ రుణాల గురించి వివరించారు. రుణం పొందే విధానం, రుణం పొందిన తర్వాత విడుతల వారీగా డబ్బు చెల్లించే విధానాలపై అవగాహన కల్పించారు.అనంతరం రుణగ్రహీతలకు మంజూరుప్రతులను అందజేశారు.బ్యాంకు రుణాలు సక్రమంగా ఉపయోగించుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు.బ్యాంకు రుణం తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మారపు సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్, భువనగిరి శాఖ చీఫ్ మేనేజర్ రావిశేఖర్,రీజినల్ ఆఫీస్ ఉన్నతాధికారి బద్రు, లోన్ సెంటర్ చీఫ్ మేనేజర్ ఖరీమున్నీసా, వీబీకే అనురాధ పాల్గొన్నారు.

ప్రతి అభ్యర్థికి నిరుద్యోగ భృతి రూ.25 వేలుచెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

పరీక్షలు రద్దు చేస్తే సరిపోదని, తిరిగి పరీక్షలు నిర్వహించే వరకు ప్రతి అభ్యర్థికి నిరుద్యోగ భృతి 25 వేల రూపాయలు చెల్లించాలని పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శి మామిడాల ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా కష్టపడి కోచింగ్ సెంటర్లకు వెళ్లి పరీక్షలు రాసిన అభ్యర్థులు పేపర్ లీకేజీతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 30 లక్షల మంది విద్యార్థులు పగలనకరాత్రనక నిద్రాహారాలు మాని తీసుకున్న విద్యార్థులు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో లీకేజీతో తమ జీవితాలు ఆగమ గోచరంగా తయారైందని ఆరోపించారు.కావున లీకేజీ కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

నవతెలంగాణ-బీబీనగర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని కొండమడుగు పరిధిలోని స్టెర్లింగ్ స్టోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ కార్మికులతో మాట్లాడుతూ అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పోరేట్ శక్తులకు శ్రమదోపిడీ చేసుకున్నందుకు సులభతరం చేసిందన్నారు. లేబర్ కోడ్స్ వల్ల 90 శాతం మంది కార్మికులు ఎలాంటి చట్టాలు సౌకర్యాలు పొందకుండా కట్టు బానిసలుగా మారుతున్నారని ఆయన అన్నారు, కార్పొరేట్లకు రాయితీలు, కార్మికులకు భారాలు వేసే నిర్ణయాలు



తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో బీజేపీ ప్రభుత్వం తీసుకుందన్నారు. నిత్యావసరాల ధరలు అనేక మార్లు పెంచి దేశ సంపదను ప్రజల ఆస్తులను కొద్ది మంది వ్యక్తులకు ధారాదత్తం చేసి దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, యూనియన్ కార్యదర్శి పలుగుల మునీశ్వర్‌రెడ్డి, నంద్యాల అంజయ్య, బాలరాజ్, లక్ష్మణ్, షాజహాన్, బాలనర్సింహ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనగాం జిల్లా ధర్మసాగర్ మండలం జానకీపురం సర్పంచ్ కురుసపెల్లి నవ్యను స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరికను తీర్చాలని లైంగికంగా వేధించడాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున ఖండిస్తున్నామని ఇలా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. నవ్యకు ఎమ్మెల్యే ఫోన్ చేసి తనకి ఇష్టం వచ్చినట్టు మాట్లాడి తన దగ్గరికి రాకుంటే గ్రామసర్పంచ్‌కు వచ్చిన నిధులను నీకు ఇవ్వనంటూ మానసికంగా దుర్భాషలాడుతూ, సర్పంచ్ నవ్యను అనేక విధాలుగా ఎమ్మెల్యే రాజయ్య ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కొంతమంది బీఆర్ఎస్ నాయకులు రాజయ్య కోరిక తీర్చాలంటూ ఆమెకు ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీడియా ముందు బోరున విలపిస్తున్న నవ్యకు సపోర్టుగా మహిళలు అందరూ ఏకం కావాలని తెలిపారు.ఎమ్మెల్యేకు నువ్వంటే ఇష్టమని బీఆర్ఎస్ నాయకులు ఆమెను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎమ్మెల్సీ కవితమ్మ, మీ పార్టీలో ఉన్న మహిళలకు రక్షణ ఎక్కడ ఉన్నదని, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కావాలని దీక్ష కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.తెలంగాణలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు.

మాజీ జెడ్పీటీసీ కుమారున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మాజీ జెడ్పీటీసీ జినుకల వసంత ప్రభాకర్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య, దైద రవీందర్, వైఎస్ఆర్‌సీపీ నాయకురాలు కొమ్ము శోభ, వివిధ పార్టీల నాయకులు, అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆశీర్వదించిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల వెంకట రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మార్కెట్ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, డీసీఎంఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ జెల్లా వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరం, పోషబోయిన మల్లేశం, సర్పంచులు గుత్తానర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, నాయకులు పున్న జగన్మోహన్, రామిని రమేష్, పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, కక్కిరేణి విజయ్‌కుమార్, ఎండి అక్రమ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, నిదాన్‌పల్లి మాజీ సర్పంచ్ బుచ్చిబాబు, కోటసుధాకర్, సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్, వైద్యం సాయి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బూట్లు అందజేత

ఆలేరురూరల్ :ఆలేరు మండలం మందనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ వాస్తవ్యులు పద్మ సుదర్శన్ శనివారం పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్సులు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండరి ,ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ,ఎస్ఎంసీ చైర్మెన్ ఎల్లేష్, ఉపాధ్యాయులు మధు, సయ్యద్, నాయకులు సుంచుయాకుబ్, దంతూరి శ్రీనివాస్, అంజయ్య పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
ఆదివారం 19 మార్చి 2023



నేషనల్‌మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు బకల్‌వాడీ విద్యార్థులు



మిర్యాలగూడ :నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కి బకల్ వాడి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన సొనగంటి సాత్విక, మాడుగుల శ్రీనిధి, బొడ్డుపల్లి గీతిక, ఎస్‌కే.ముస్తకిం, కొప్పోజు సిద్ధార్థ, ఎండీ. సాహిల్ అలీ ఎంపికయ్యారు. జాతీయస్థాయి పరీక్షలో కల్వరి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు బండా వెంకటరెడ్డి విద్యార్థులను శనివారం అభినందించారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చిన బారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేశం, సైదాచారి, రహీం తదితరులను హెడ్మాస్టర్ అభినందించారు. లీగల్ లిటరసీ క్లబ్ ఇన్‌చార్జి ప్రభాకర్ విద్యార్థులకు ఈ సందర్భంగా ప్యాడ్స్ బహుకరించారు. సందేహాలను నివృత్తి చేసిన విద్యార్థినులు లిఖిత, శ్రీజలను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పద్మజ, అప్పమాంబ సరోజ, మధుసూదన్, ఉమాశంకర్ ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన ఎల్లయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించారు. శనివారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఛైర్మెన్ చిరుమర్తి మనోజ్ ఆయన నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, సర్పంచ్ యానాల మాధవి అశోకొరెడ్డి పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూర్



జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం జన చైతన్య యాత్ర ఈనెల 17 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను గట్టుప్పల మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం), అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, బొట్టు శివకుమార్, కర్నాటి సుధాకర్, కుకునూరు నాగేష్, ఖమ్మం రాములు, వల్లూరి శ్రీశైలం, పడసబోయిన యాదగిరి, బండ యాదయ్య పెద్దగోని నరసింహ, నల్లవెల్లి బిక్షం, వడ్డేపల్లి లక్ష్మయ్య, రబ్బాని, దుబ్బాక సాయిలు, వసుపుల చెన్నయ్య, తిరందాసు బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని ఇసుక బావిగూడెం గ్రామంలో శుక్రవారం సీతారాముల, శ్రీ ఆంజనేయస్వామి వార్ల విగ్రహాలను ఊరంతా వీధి వీధిన ఊరేగింపు చేశారు. తదనంతరం శనివారం మేళ తాళాలతో, కరచాల ధ్వనులతో, వేదమంత్రాలతో సబ్బండవర్ణ జాతుల మధ్య ఘనంగా శ్రీ సీతారాముల విగ్రహావిష్కరణతో పాటు ధ్వజస్తంభ ఆవిష్కరణ చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, వేములపల్లి పీఏసీఎస్ ఛైర్మెన్ జేరిపోతుల రాముడుగౌడ్, బీఆర్ఎస్ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్ల అంజిరెడ్డి, తంగెళ్ల సీతారాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అనిల్, జాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి ట్రైనింగ్ ఇప్పించి పశు వైద్యశాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, గొర్రెలకు, మేకలకు, గేదెలకు, అనేక రకాల వైద్య సేవలు చేయించుకుంటున్న పశు మిత్రలందరికీ కనీస వేతనం నిర్ణయించాలని, లేదా ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశు మిత్రల సమస్యల పరిష్కారానికై యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ డీఆర్డీఓ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవో నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, గేదెల, గొర్రెల, మేకల, కోళ్లు, కుక్కల తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం, శస్త్ర చికిత్సలు చేయటం, గాలి కుంట, నీలి నాలిక, పోచమ్మ, దొబ్బి తదితర వ్యాధులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్న పశుమిత్రలకు ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. పశు వైద్యశాల అందుబాటులో లేని ప్రాంతాలలో ఎనిమిది సంవత్సరాల క్రితం ట్రైనింగ్ ఇచ్చి వీరిని నియమించాలని, పశుమిత్రలలో ఎక్కువగా అణగారిన వర్గాల మహిళలేనని, వీరికి వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. వీరందరూ పశువులకు అనారోగ్య సమస్యలు గుర్తైనప్పుడు రాత్రనకా పగలనకా కష్టపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరికి కనీస వేతనం నిర్ణయించాలని, అప్పటి వరకు ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ, టీఏ, డీఏలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ రాష్ట్ర పశుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు పీ.మనిషా, ప్రధాన కార్యదర్శిగా అండెం సునీత, జిల్లా నాయకులు ఎస్‌కే. హస్మ, జే.రాధిక, సీహెచ్ దుర్గ భవాని, శ్రీదేవి, జానకమ్మ ఎన్.సంధ్య, నాగమణి, ప్రవళిక లక్ష్మీదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ చేయాలి

- పనిభారాలు, వేధింపులు ఆపాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-నల్లగొండ



దేశవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీలను కాపాడాలని, ఆర్టీసీలను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్లాలని, ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ చేయాలని పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య భవన్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన సవరణ చట్టాన్ని తీసుకొచ్చి ఆర్టీసీని నడ్డి విరుస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టుతుందన్నారు. స్టేజి క్యారేజ్ కాంటాక్ట్ క్యారేజీ పర్మిట్ల స్థానంలో నేషనల్ పర్మిట్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాకు అనుమతి ఇస్తుందన్నారు. ఆర్టీసీల నిర్వహణ ఖర్చుకు ఆదాయానికి మధ్య ఉన్న తేడాను ప్రభుత్వాలు తిరిగి చెల్లించడం లేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూలధన పెట్టుబడి పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు వరుసలో ఉండి ఉద్యమించిన తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పరిస్థితి నేడు దీనస్థితిలో ఉందన్నారు. 2019 ఆర్టీసీ సమ్మె తర్వాత ప్రభుత్వ యాజమాన్యాలు తీవ్రమైన పనిభారాలకు, వేధింపులను గురిచేస్తుందని తెలిపారు. 2017, 2021 వేతన సవరణలు జరగాల్సి ఉండగా కనీసం వాటి గురించి మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. కార్మికులు 10 సంవత్సరాల క్రితం ఉన్న జీతాలు తీసుకుంటున్నారంటే ఎంత దుర్మార్గమైన పరిస్థితి ఆర్టీసీలో నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీసం సెలవు ఇచ్చే పరిస్థితి లేక దిక్కు తోచని పరిస్థితుల్లో వారానికి వారం పాటు డ్యూటీలు చేసుకుంటూ మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. కార్మికులకు రెండు వేతన సవరణలు చేయాలని, పనిభారాలు వేధింపులు ఆపాలని, ప్రయివేట్ బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయాలన్నారు. అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, ఆర్టీసీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాల మార్పు కోసం ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని , ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. రాబోయే కాలంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమీటీ సభ్యులు పోలె సత్యనారాయణ, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ సహాయ కార్యదర్శ కల్లేపల్లి శ్యాంసుందర్, అంబేద్కర్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లస్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండస్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజా సేవలో నిమజ్ఞమైన జర్నలిస్టులు అద్దె ఇండ్లలో నివసిస్తున్నారని, అద్దెలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేకమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించామని, అయినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని వినతిలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగా మిర్యాలగూడలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఖాజా హామిదోద్దీన్, జిల్లా అధ్యక్షులు ఆయూబ్, రాష్ట్ర కమిటి సభ్యులు జీ.వెంకన్న, మనోజ్, మహేష్, నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఖాజా నాజిమోద్దీన్, రామకృష్ణ, నాగరాజు, అరుణ్, రమేష్, సతీష్, నాగేందర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

- 10,287 వాహనాలపై కేసు నమోదు
- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ఈ నెల 1 వ తేది నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సరియైన పత్రాలు, రాంగ్ డ్రైవింగ్, నో హెల్మెట్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నో పార్కింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, విత్ ఔట్ సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి వాటిపై టూ విల్లర్స్ వాహనాలు 5,647, త్రి విల్లర్ వాహనాలు 636, ఫోర్ విల్లర్స్ వాహనాలు 3,667, లారీలు 37, ఇతర వాహనాలు 300 మొత్తం 10287 వాహనాలపైన కేసు నమోదు చేయగా రూ.4,33,660 ఫైన్ వేసినట్టు తెలిపారు. యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని అన్నారు. వాహన దారులు వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవన్నారు. ప్రజలు వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో నున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాలు పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిల్ కుమార్ ఉన్నారు.

నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కృషి చేస్తా

- ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి

నవతెలంగాణ-నకిరేకల్



తన జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం కృషి చేస్తానని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక గీతా మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్నాళ్లు గృహిణిగా ఉండి తన పిల్లల భవిష్యత్తు కోసం పనిచేసిన తాను రాజకీయంలో ప్రవేశించిన తర్వాత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ముందుంటానన్నారు. రాజకీయంలో ప్రవేశించిన తర్వాత తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. ఆత్మవిశ్వాసం తోనే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించుకుంటూ రాజకీయంగా ఎదుగుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ రాపోలు మంజుల, న్యాయవాది పూజర్ల ఉత్తర, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఎంపీటీసీలు సామ మల్లమ్మ గాధగోని శ్రీలత, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా యాదగిరి

నవతెలంగాణ-హాలియా



రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి హాలియా గ్రామానికి చెందిన చిట్టిపోల్ యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నాగార్జునసాగర్ విజయ విహార్‌లో నిర్వహించిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్టిపోలు యాదగిరిని జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రైస్ మిల్లర్లు మిల్లింగ్ పరిశ్రమను ఆధునీకరించుకొని రైతులు పండించిన సన్న రకాల ధాన్యాన్ని కొన తెలుగోలు చేసే విధంగా తయారు కావాలన్నారు. అనంతరం యాదగిరిని పలువురును ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గౌరవ అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాలియా సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ అధ్యక్షత వహించని ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నమనేని సుధాకర్రావు, జగిత్యాల అధ్యక్షులు నవీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి రేపాల భద్రాద్రిరాములు, సంయుక్త కార్యదర్శి కందె రామకృష్ణ, ఉపాధ్యక్షులు హనుమంతు, కాలుక అధ్యక్షులు కర్నాటి నారాయణలు, సముద్రాల వెంకటేశ్వర్లు, కనుమంతు కేశవరెడ్డి, నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పెద్దవూర ఎంపీపీ ముఖ్య సలహాదారులు చెన్ను సుందర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విశ్వనాదం, మిల్లర్లు చేకూరి' సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, వేరయ్య, శేఖర్, యాదయ్య, మోహన్రావు, లోకనాథం, రంజిత్, యశ్వంత్, నులక వెంకట్ రెడ్డి, రామాంజిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

మార్చి 30న మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలో ఆయన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బీసీల ఏకీకరణే లక్ష్యంగా బీసీ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు మొర మధు యాదవ్, జోగు రమేష్, బెజవాడ అనిల్‌గౌడ్, పులిచెర్ల గ్రామ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, లాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న వీఆర్ఏలకు ప్రొవిజనల్ సీనియార్టీ జాబితా ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరుతూ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్ఏలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వపరంగా అమలు జరిగే సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న సభార్డినేట్, నైట్ వాచ్మెన్, డ్రైవర్ తదితర పోస్టులలో పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జేఏసీ ఛైర్మెన్ కోరే యాదగిరి, కో ఛైర్మెన్ అలుగుబెల్లి రామిరెడ్డి, జనరల్ కార్యదర్శి ఎస్‌కే.లతీఫ్, కన్వీనర్ గాదరి జానయ్య, శ్రీరాములు, నరసింహ, శంకర్, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భర్తీలో లోపించిన పారదర్శకత

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత లోపించిందని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2015 నుండి భర్తీ చేసిన సింగరేణి ఉద్యోగాల నుండి మొన్న నిర్వహించిన ఏఈ పరీక్షల వరకు ఏదో వివాదం చోటు చేసుకుంటూనే ఉందన్నారు. తాజాగా టీఎస్పీఎస్సీలో పనిచేసే ఉద్యోగి పేపర్ లీకేజీలకు పాల్పడటం అంటే ప్రభుత్వానికి నిరుద్యోగులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని చెప్పారు. ఇప్పటివరకు టీఎస్పీఎస్సీ పరీక్షలు పారదర్శకంగా జరిగాయో లేదో తెలియక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందా లేదా అని సంశయం చెందుతున్నారని పేర్కొన్నారు. ఇన్నాళ్లు నోటిఫికేషన్ల కోసం నిరసనలు చేసిన నిరుద్యోగులు ప్రస్తుతం ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి దాపురించిందన్నారు. టీఎస్పీఎస్సీ ఛైర్మెన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, పరీక్ష పేపర్ల బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎన్‌జీ కళాశాలలో క్యాంపస్ మార్ట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కళాశాల విద్యార్థులే పారిశ్రామికవేత్తలుగా స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ మార్ట్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంజీఎన్ఆర్‌సీ పిలుపు మేరకు కళాశాలలో వివిధ విభాగాల వారిగా విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే గ్రామీణ విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయడాన్ని ఉద్దేశించి, చదువుకుంటూనే సంపాదించుకునే ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమంతట తామే స్వయంగా ఉత్పత్తి చేసిన వస్తువులను ఈ స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఘనశ్యామ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులే స్వయంగా తయారు చేసిన వస్తువులను మార్కెట్‌లో ఎలా విక్రయించాలో తెలుస్తుందని, దానితో పాటు వ్యాపారంలో మెలకువలు, నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పర్యావరణ ప్రేమికులు సురేష్ గుప్తా, అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణహితమైన వస్తువులను ఉత్పత్తి చేయాలని, వస్తువుల ఉత్పత్తిలో సేంద్రియ విధానాలను అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నకుమార్, క్యాంపస్ మార్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం యాదగిరి, కృష్ణయ్య వేణు యాదవ్, శ్రీనాథ్ పటేల్, శివరాణి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగరాజు, దుర్గ ప్రసాద్, యాదగిరిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్ గౌడ్, మల్లేష్, నాగరాజు, వెంకటరమణ, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్సీసీ క్యాడేట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లుకు మార్కెట్ సౌకర్యం, ప్రచారం చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించి, ప్రభుత్వమే ప్రచారం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. పాదయాత్రలో భాగంగా నాలుగో రోజు శనివారం మండలంలోని ముల్కల కాల్వ, లక్ష్మీపురం, రుద్రారం, గూడూరు, మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య చౌరస్తా, ఈదులగూడెం మిర్యాలగూడ పట్టణం, నందిపాడు, చిల్లాపురం, తుంగపాడు గ్రామాలలో బృందం పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయా కూడల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జాతి కంపెనీలు లిక్కర్, శీతల పానీయాల ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయావని, కల్లులో అనేక పోషకాలు ఉన్నాయని, కల్లుకు క్యాన్సర్ నివారించే శక్తి ఉందని తెలిపారు. వృత్తిలో ఉపాధి దొరకక బ్రతుకుతెరువు కోసం కల్లుగీత కార్మికులు ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలస బాట పడుతున్నారన్నారు. కల్లులోని పోషకాలను ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులందరినీ రాజకీయ పార్టీల కతీతంగా సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మాట్లాడుతూ 2022 -23 బడ్జెట్‌లో టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి గీత కార్మికులకు ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు సీపీఐ(ఎం) పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం మొక్తాల లింగస్వామి, పామనగుల్ల అచ్చాలు, అంజయ్య, జెర్రిపోతుల ధనంజయ్యగౌడ్, కాసాని సత్తయ్య, భూపతి శ్రీనివాస్, సోషల్ మీడియా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పొదిల శ్రీనివాస్, రుద్రారం మాజీ ఎంపీటీసీ మట్టపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు మట్టపల్లి శేఖర్, గ్రామ సర్పంచ్ బొల్లం మల్లయ్యయాదవ్, లక్ష్మయ్య, సోమయ్య, భవాండ్ల పాండు, ఆయూబ్, రాంచంద్రు, సోమయ్య వెంకటేశ్వర్లు, దైదా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన మహోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన వేముల వీరేశం, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎడవల్లి గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన నైబాయి లో శనివారం హనుమాన్ గుడిలో. నూతన గణపతి, నవగ్రహ విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది .

ప్రత్యేక పూజలు చేసిన వేముల వీరేశం

నైబాయి గ్రామంలో నూతనంగా చేపట్టిన అంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రేగటి మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, చిరుమర్తి ఫౌండేషన్ ఛైర్మెన్ చిరుమర్తి మనోజ్ వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గుండె పూడి జానకిరామశర్మ, నరసింహ ఆచార్యులు, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, యుగంధర్‌రెడ్డి



సోమ వెంకట్‌రెడ్డి, కందగట్ల నర్సిరెడ్డి, పైళ్ల శ్రీనివాస్‌రెడ్డి, పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి, సోమ మధుసూదన్‌రెడ్డి, జక్కలి గోపాలు, నార్కట్‌పల్లి ఎంపీటీసీ ముత్తయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్నాకర్ రెడ్డి, షాపల్లి మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్, గ్రామ ప్రజలు బంధువులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు గడువు పొడిగింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ సొసైటీలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు టీఎస్ సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల ఎల్లారెడ్డిగూడెం ప్రిన్సిపల్ అశోక్ బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



తహసీల్దార్ జయశ్రీకి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసా ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయశ్రీని సన్మానించారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై సెలవులో వెళ్ళింది. పూర్తి ఆరోగ్యంతో తిరిగి శనివారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాకం సంధ్యారాణి, సీనియర్ అసిస్టెంట్ సుశీల, నేరేడుచర్ల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తురక శ్రీనివాస్, ఇబ్రహీం, కాసిం తదితరులు పాల్గొన్నారు.



నేడు కొత్తగూడెం గ్రామంలో ఉచిత వైద్యసేవలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతి సందర్భంగా నేడు మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో, యశోధ హాస్పిటల్, వైద్య బృందం ఆధ్వర్యంలో అందించే ఉచిత వైద్య సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం కోరింది..ఈ మేరకు మెరుగైన ఆరోగ్యంతో జీవించడానికి మెలుకువలు, ఆరోగ్యం కోసం అనుసరించవలసిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఇంకా వ్యాధిగ్రస్తుల సందేహాలకు వైద్యుల సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మాతృభూమి విముక్తి కోసం... మహిళా సాధికారత కోసం... మద్యపాన నిషేధం కోసం... ఊహ తెలిసిన నాటి నుండి ఊపిరి విడిచే వరకు అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు.



పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

నవతెలంగాణ-తుంగతుర్తి

నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శనివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండలపరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన పులుసు వెంకన్నకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసి మాట్లాడారు.ఈ మేరకు పేదప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ఉప్పలయ్య, వీరబోయిన రమేశ్, పులుసు ఉప్పలయ్య, పొడేటి యాదగిరి, రామకృష్ణ, డీలర్ యాదగిరి, రమేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'పై ప్రత్యేక అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కొత్తగూడెం గ్రామంలో తెలంగాణ సాంస్కృత కళాకారులచే కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహనతో పాటు ప్రభుత్వ పథకాలు,సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల జిల్లా బృందం టీం లీడర్ మేడిపల్లివేణు,వెన్నెలగరాజు, గడ్డం ఉదయ్,పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు,పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.



గ్రామాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామం, అనంతగిరి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామాలను కలెక్టర్ వెంకట్రావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం గ్రామంలో రోడ్ల వెంట పెంటదిబ్బలు, అస్తవ్యస్తంగా పారిశుధ్యం ఉండడంపై ఆయన అసహన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ లీకేజీలపై, గ్రామంలోకి నీరు సరఫరా కాకపోవడం పై సంబంధిత అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ అధికారులు ఎవరూ కూడా అందుబాటులోకి రాకపోవడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి గ్రామస్తులకు నీటిని అందించాలని, పారిశుద్ధ్యం పనులు పూర్తి, కొత్తగూడెం నుండి గొండ్రియల వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ గ్రామంలో పర్యటించిన సమయంలో గ్రామసర్పంచ్ ఎక్కడ కనిపించకపోవడం గమనార్హం. అదేవిధంగా చిమిర్యాల గ్రామంలో కార్యదర్శి సెలవులో ఉండటంతో సర్పంచ్ కొండ శైలజని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కిషోర్ కుమార్, అనంతగిరిఎమ్మార్వో సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయ, పంచాయతీరాజ్ ఏఈ హర్ష, కార్యదర్శి వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

150 బస్తాల నల్లబెల్లం స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్‌లో స్థానిక రూరల్ పోలీసులు శనివారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా చిత్తూరు జిల్లా నుండి మహారాష్ట్రకు డీసీఎం వాహనాలు అక్రమంగా రవాణా అవుతున్న ఏడున్నర టన్నుల నల్లబెల్లాన్ని పట్టుకున్నారు. సుమారు 150 బస్తాల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.



అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్స్ వద్ద పోలీసులు శనివారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒరిస్సా నుండి హైదరాబాద్‌కు డీసీఎంలో తరలిస్తున్న 35 ఆవులను పోలీసులు పట్టుకున్నారు. పశువులను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.

26,27వ తేదీల్లో వ్యకాస రాష్ట్రస్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశం

చిలుకూరు :ఈనెల 26, 27 తేదీలలో కరీంనగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు, ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనంజయ నాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దొడ్డ నరసయ్య భవనంలో వారు విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని విమర్శించారు. వివిధ అంశాలపై ఈనెల 26, 27 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమవర్ధంతి సభ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలో జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి తెలిపారు.శనివారం రాయనిగూడెంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రథమవర్ధంతిసభ రాయినిగూడెంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరుగుతుందని చెప్పారు.సభకు ముఖ్య అతిథిగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిషోర్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాలనర్సింహారెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. వర్ధంతి సభకు పార్టీ జిల్లా ,మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, నారాయణ వీరారెడ్డి,మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి,దామోదర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల పిచ్చయ్య వెలగబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

యాసంగి 2022-23 సంవత్సరానికి గాను రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, అలాగే సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఐకేపీ, మెప్మా,పీఏసీఎస్ కార్యదర్శి మిల్లర్ల యాజమాన్యాలతో యాసంగి 2022 -23 వరి ధాన్యం కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సగటు నాణ్యతా



ప్రమాణాలు పాటించి తీసుకువచ్చిన ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రఅధికారులు పరిశీలన అనంతరం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండల స్థాయిలో కొనుగోలు కమిటీ అధికారులుగా తహసీల్దార్లు వ్యవహరిస్తారని తెలిపారు. రైతుల నుండి కొనుగోలకేంద్రాలపై ఫిర్యాదులు అంది నట్టయితే,అట్టి వారిపై చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ధాన్యం రవాణా కొరకు పూర్తిస్థాయిలో వాహనాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు.కొనుగోలు పర్యవేక్షణకు మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. మండలాల వారీగా ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బంది గతంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.రామారావునాయక్ తెలిపారు.యాసంగి సీజన్‌లో రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి రైస్ మిల్లల తోడ్పాటుతో జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బి.రాంపతి,డీసీఓ శ్రీధర్,వ్యవసాయ అధికారి రామారావునాయక్, రైస్ మిల్లల అసోసియేషన్ యజమానులు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిని హుజూర్‌నగర్‌కు ఇవ్వాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న జిల్లా ఆస్పత్రిని హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న 100 పడకల ఏరియా ఆస్పత్రికి ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలు, మేధావులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఉండటంతో అక్కడ ఉన్న ఆస్పత్రిని జిల్లా పరిధిలోని హుజూర్ నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఆస్పత్రులకు తరలించే ఆవశ్యకత ప్రస్తుతం ఏర్పడింది. అయితే ప్రస్తుతం కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గం 30 పడకల ఆస్పత్రులు మాత్రమే ఉన్నవి. ఇటీవల కాలంలో తుంగతుర్తి ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చి ప్రభుత్వం 16 కోట్ల రూపాయలు ప్రభుత్వంమంజూరు చేసింది.అయితే గత 12 సంవత్సరాల క్రితం రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రపంచ బ్యాంకు నిధులతో హుజూర్‌నగర్‌లో ఉన్న 30 పడకల ఆస్పత్రి 100 పడకల ఆస్పత్రిగా ఏరియా ఆస్పత్రిగా మార్చారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని తరలించాలంటే కనీసం 250 పడగల ఉన్న ఆస్పత్రికి తరలించాలి. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రిని 250 నుండి 300 పడకల ఆస్పత్రిగా మార్చి హుజూర్‌నగర్‌కు తరలించినట్లయితే ఈ ప్రాంతంలో వైద్య సౌకర్యాలు పెంపొంది ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రం పరిధిలో ఏడు మండలాలు ఉండగా మఠంపల్లి మేళ్లచెరువు మండలాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు అత్యధికంగా ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఏదో ఒక పరిశ్రమలో ప్రమాదం సంభవించిన సమయంలో సకాలంలో వైద్యం అందక మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి. అంతే కాకుండా హుజూర్‌నగర్ పట్టణంలో 10 రైసుమిల్లులకుపైగా ఉన్నాయి. వీటిలో కూడా వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. నగర్ కేంద్రంలో ఉన్న ఆసుపత్రి స్థాయిని పెంచినట్లయితే ఈ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంత వాసులు తెలుపుతున్నారు. అంతేకాకుండా ఆస్పత్రి ఇక్కడకు వచ్చినట్లయితే ఈ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యం అందుతుంది. అన్ని రకాల వైద్య నిపుణులు డాక్టర్ల సిబ్బందిసంఖ్య పెరుగుతుంది. ఆస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు, స్కానింగ్‌ల వంటివి ప్రజలకు అందుబాటులో వస్తాయి. మెరుగైన వైద్యం అందుతుంది. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని హుజూర్ నగర్‌కు వచ్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందేలా కృషి చేయాలని ఈ ప్రాంత వాసులు నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా అర్హతలు ఉన్నా హుజూర్‌నగర్‌కు రాజకీయాలకు అతీతంగా ఆస్పత్రికి 300 పడగల ఆస్పత్రికి కావలసిన నిధులను మంజూరు చేసి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత వాసులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం

- **మైనింగ్ పర్మిషన్ గురించి నోరుమెదపని మట్టి వ్యాపారస్తులు**

నవతెలంగాణ-కోదాడరూరల్

కొంతమంది కావాలని ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మట్టి వ్యాపారస్తులు అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మట్టి వ్యాపారులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఒక ట్రాక్టర్ ట్రక్కు మట్టి కిరాయి 1,500 రూపాయలు ఉండగా వేయి రూపాయలకు నిర్ణయించామని, అలాగే టిప్పర్ కిరాయి 5,000 ఉండగా 4,200 రూపాయలకు నిర్ణయించుకున్నామని తెలిపారు. మట్టి వ్యాపారం చేసే విషయంలో ఎమ్మెల్యే పై వస్తున్న వార్తలు అవాస్తవమని చెప్పారు. తాము ఎవరికి ఎటువంటి కమిషన్ ఇవ్వడం లేదు అన్నారు. నిర్ణయించిన ధర కన్నా ఎక్కువ అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు అని తెలియజేశారు. కానీ మైనింగ్ పర్మిషన్‌పై కనీసం నోరు



మెదపలేదు. ఈ కార్యక్రమంలో మట్టి వ్యాపారస్తులు నరేందర్, రామకృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

కుల, మత, జాతి, ప్రాంతం పేర్లతో విభేదాలు సృష్టిస్తున్న బీజేపీ

- **టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కుల, మత, జాతి, ప్రాంతం పేర్లతో మనుషుల మధ్య బీజేపీ విభేదాలు సృష్టిస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా గత 28 రోజులుగా నిర్వహిస్తున్న పాదయాత్ర 29వ రోజు శనివారం చివ్వేంల మండలం గుంజలూరు నుండి ప్రారంభించి మండలం భాగ్యతండ నుండి రంగయ్యగూడెం, భక్తాలపురం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు డప్పులు, కోలాటాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను దోచి అదాని, అంబానిలకు పెడుతుందని, పెంచిన పెట్రోల్, గ్యాస్ ధరలతో సామాన్యుడిపై తీవ్ర భారం పడిందన్నారు. మన నీళ్లు, మన ఉద్యోగాలనే మాయమాటలతో గద్దెనెక్కిన కేసీఆర్, జగదీశ్‌రెడ్డిల కుటుంబాలు బంగారుమయం అయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండేటి పవన్, గద్దల నాగరాజు, జిల్లా నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, యాట ఉపేందర్, కుందూరు వెంకటరెడ్డి, స్వామి నాయుడు, బెల్లంకొండ శ్రీరాములు, మండలి పిచ్చయ్య, షఫీవుల్ల, నామ ప్రవీణ్, షేక్ ఫరూక్, నూనావత్ సైదులు, చింతం వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, సురభి వెంకటేశ్వర్లు, తోగరు వెంకటేశ్వర్లు, నెమ్మాది ఉపేందర్, గడ్డయ్య, రమేష్ నాయుడు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.





సర్వసభ్య సమావేశానికి సర్పంచుల డుమ్మా

నవతెలంగాణ-నేరేడుచర్ల

మూడు నెలలకోసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిదులు హాజరు కావడం లేదు.దీంతో గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పై ప్రశ్నించేవారు లేక మండల అధికారులు తమ ప్రగతి నివేదిక మొక్కుబడిగా చదివి మమా అనిపించారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాయంలో ఎంపీపీ లక్కమల్ల జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.ఎంపీడీవో శంకరయ్య, వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ పాల్గొన్న ఈ సమావేశంలో మండలంలోని 17 మంది సర్పంచులకు గానూ కేవలం ఐదుగురు సర్పంచులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి ప్రీతంకుమార్ మాట్లాడుతూ రైతులంతా పీఎం కిసాన్ యోజన కింద ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. మూడు విడతలుగా ఏడాదికి రూ.6 వేలు రైతుల అకౌంట్‌లో జమవుతాయన్నారు.మండలంలో 87 శాతం మాత్రమే ఈ కేవైసీ అయిందని, మిగిలిన రైతులకు కూడా తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.మండల విద్యాధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ త్వరలో 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయన్నారు.నేరేడుచర్ల, పాలకవీడు మండలాల విద్యార్థులకు నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవాణి ,ప్రగతి స్కూల్‌లోపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదివే పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తూ అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు.నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ పథకం మన ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించామన్నారు.ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి చికిత్స అందిస్తామని తెలిపారు. కంటి వెలుగు ప్రోగ్రాం క్యాంపులు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి కళ్లద్దాలు అందిస్తున్నామన్నారు.వెటర్నరీ డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా మాంసం ఉత్పత్తి వనరులను విస్తరించి రైతుల ఆదాయం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గొర్రెలు, మేకలు, కోళ్ల సహా ఐదు రకాల యూనిట్లు కేటాయిస్తుందన్నారు.ఒక్కో యూనిట్ విలువ కోటి రూపాయలు కాగా ఇందులో సగం రాయితీ ఉంటుందని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య,మండలి రాజేష్, సర్పంచ్ పల్లెబోయిన నాగరాజు, ఎంపీ ఓ విజయ కుమారి, ఐసిడిఎస్ అధికారి యశోద, ఏపిఎం నాగేందర్, బీసీ హాస్టల్ వార్డెన్ సైదులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలం తొండ సర్పంచ్ నెమరుగొమ్ముల శాతవాహనరావు, ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామఅధ్యక్షుడు రామారావు, మాజీ ఎంపీటీసీ రామనుజయ్య, వార్డుసభ్యులు కొమురెల్లి రజిత లింగయ్య, ఉపేంద్ర చంద్రు, జ్యోతి చంద్రయ్య, నర్సయ్య, స్వప్నఅనిల్, ఖమ్మంపాటి ఎల్లయ్య, గౌడసంఘం అధ్యక్షులు కొండ సాయిమల్లు, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు వేల్పుల ఎల్లయ్య, నాయకులు లోడే సాయి, నీరటి వెంకన్న, మధు, రవి, రాజు, అంజయ్య, సత్తయ్య వారితో పాటు 500 మంది నాయకులు ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీకండువాలు కప్పి పార్టీకిలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, మాజీ ఎంపీటీసీ దూపటి రవీందర్, గోపాల్‌రెడ్డి, మల్లయ్య రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదలకు మెరుగైన వైద్యసేవలందించాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్ బైపాస్-రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి అరుణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పేద, మధ్యతరగతి వర్గాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. పుట్టిన ఊరులోనే వైద్య సేవలందించాలని, వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు కొండ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, కేఎల్ఎన్ ప్రసాద్, కారింగుల అంజి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, బెజవాడ శ్రావణ్, మేదర లలిత, అలవాల అపర్ణ వెంకట్, ఖదీర్, వంటిపులి శ్రీనివాస్, సంపేట ఉపేందర్‌గౌడ్, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలో శనివారం యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని కుటుంబ సమేతంగా దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి దర్శించు కున్నారు.వారికి ు ఆలయ ఈవో గీతారెడ్డి, వేద పండితులు ఆలయ మర్యా దలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు.





స్వామివారిని దర్శించుకున్న తనికెళ్ల భరణి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రిలో శనివారం లక్ష్మీనర్సింహస్వామిని కుటుంబసమేతంగా సినీ నటుడు తనికెళ్ళ భరణి దర్శించుకున్నారు.అనంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు.

దివిస్ పరిశ్రమకు సురక్ష పురస్కార్ అవార్డు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలపరిధిలోని దివిస్ లెబోరేటరి లిమిటెడ్ పరిశ్రమకు సురక్ష పురస్కార్ అవార్డ్ లభించిందని పరిశ్రమ ఏజీఎం సాంబశివరావు శనివారం తెలిపారు.జాతీయ భద్రత కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన భద్రత విభాగంలో దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఎంపికైనట్టు తెలిపారు.గోవా రాష్ట్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్‌చైర్మెన్ మాధవన్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్టు తెలిపారు. భద్రత, ఆరోగ్యపరమైన విషయాల్లో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ భద్రత విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



28న భువనగిరిలో జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

సంక్షేమం,మతసామరస్యం,ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర చేపడుతున్నామని,ఈ యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండిజహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం జిల్లాకేంద్రంలోని సుందరయ్యభవన్‌లో యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ అవలంబిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ యాత్ర దోహదపడుతుందన్నారు.సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతులు చేయడానికి ఈ యాత్రలు చేపడుతున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాదాన్ని,కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రజా సంపదను ప్రజలకు వివరించి చైతన్యపరుస్తామన్నారు.దేశంలో ఒకే మతం,ఒకే కులం,ఒకే పార్టీ,ఒకే విధానం ఉండాలని మోడీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారనానరు.తమ మాట వినని రాజకీయ నాయకులను ఈడీ,సీబీఐల పేరిట దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకొస్తే అరాచక పాలన సాగు తుందన్నారు.అందుకే ఆ పార్టీ అడ్డుకునేందుకే కమ్యూనిస్టు పార్టీలు ఐక్య ఉద్యమాలు చేస్తున్నాయని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో నిత్యావసర ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలు బతకలేనంత పరిస్థితి తీసుకొచ్చిందన్నారు.ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.రాష్ట్రంలో ఈనెల 17న ప్రారంభమైన ఈ యాత్రలు మూడు ప్రాంతాల నుంచి చేపడుతున్నట్టు ప్రకటించారు.23న ప్రారంభం అయ్యే యాత్ర 28 న భువనగిరి జిల్లాకేంద్రానికి చేరుకుంటుందన్నారు.ఈ సందర్భంగా జరిగే బహిరంగసభను ,ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజలు ఆదరించే జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశ్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వనంరాజు,వడ్డెబోయినవెంకటేష్, పోకలదయానంద్, వెంకటయ్య, కవిత, వెంకటమ్మ, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎండి.జహంగీర్,తదితరులు

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ పశుమిత్రల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా డీఆర్‌డీఓ పీడీ కార్యాలయంలో ఏపీడీ శ్యామలకు పశు మిత్రలు ఎదుర్కుంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పశువైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న పశుమిత్రలతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు ఎలాంటి పారితోషికం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చేయించుకుంటున్నదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది పశు మిత్రులు ఎనిమిదేండ్ల నుండి సేవలు అందిస్తున్నారన్నారు.ఇందులో మహిళలే ఉన్నారని, వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం పారితోషికాలు నిర్ణయించకుండా పశుమిత్రులుగా నియమించారన్నారు.వీరికి తన ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని జంతువులకు రాత్రనక పగలనక సేవలు అందిస్తున్నారన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం పారితోషికం లేకుండా పశుమిత్రలతో వెట్టి చేయించుకోవడం చాలా బాదాకరమన్నారు.వీరికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పశు మిత్ర యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, బోడ భాగ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలత, కావ్య, మనిష, నిర్మల, ప్రేమలత, లలిత, లత, అనిత, రామానుజలు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామంలో ఇటీవల చిందు కళాకారుని పిల్లుట్ల శంకరమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబసభ్యులను ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంట్రుక మధు,మండల నాయకులు బండ జహంగీర్, లాజరస్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కుమార్,రమేష్, శ్రీశైలం, ఐలయ్య, కుమార్,లక్ష్మారెడ్డి, ప్రవీణ్, కనకరాజు, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





మాటలకే పరిమితమైన సీఎం కేసీఆర్

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తానని తొమ్మిదేండ్లలో ఒక్క ఇల్లు కూడా కట్టని ప్రభుత్వం కేసీఆర్‌దని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం హాత్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా పట్టణంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిములకు 12 రిజర్వేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసంచేసిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ఒక్క మాట కూడా మాట్లాడడని ఎద్దేవా చేశారు.కొత్త రేషన్ కార్డు ఇంతవరకు ఇయ్యలేదన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడే ప్రజలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి గుర్తు కు వస్తాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇండ్లు, ఇండ్లస్థలాలు, ఇంటి రుణాలు ఇచ్చామన్నారు. అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూం కట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నజీమసలావుద్దిన్,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రెజహంగీర్,టీపీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, కూర వెంకటేష్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయదారులకు ఆర్థికసహాయంపై న్యాయ విజ్ఞానసదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో వినియోగదారుల సంక్షేమ చట్టం, వ్యవసాయ దారులకు ఆర్థికసహాయం, రుణాలపై ఆర్‌బీఐ వారు ఇచ్చిన మార్గదర్శక సూత్రాలపై న్యాయ విజ్ఞాన సదస్సును కోర్టు ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతిదేవి విని యోగదారుల సంక్షేమచట్టాలు, వ్యవసాయదారులకు ఆర్థిక చేయూత నిచ్చే ఆర్‌బీఐ మార్గదర్శకసూత్రాలను వివరించారు. విత్తనాలను కొనుగోలు చేయటములో నాణ్యత చూసి కొనుగోలు రశీదు పొందాలన్నారు.ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు వినియోగదారుల సంక్షేమనికై చట్టం రూపొందించ బడిందన్నారు.దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపి, ప్రతిఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని తెలిపారు.యాదాద్రి జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి జె.అంజయ్య మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు వస్తువు కొనుగోలుపై శ్రద్ధ వహించి నాణ్యత లోపాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ సంక్షేమ సంఘం ద్వారా ప్రతి ఒక్కర్ని చైతన్య ్రిచే దిశగా కృషి చేస్తున్నామన్నారు.అనంతరం బ్యాంకు లోక్ అదాలత్‌ను నిర్వహించి యూబీఐ బ్యాంకు చెందిన 23 ప్రీలిటిగెషన్ కేసులకు పరిష్కరించి దాదాపు రూ.2,23,000 బకాయిదారుల నుండి రాజీపూర్వక పరిష్కారం ద్వారా పరిష్కరించారు.ఈ కార్యాక్రమంలో యూబీఐ చీఫ్ మేనేజర్ ఉత్పల్‌కుమార్, మేనేజర్‌భరత్, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.కేశవరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది ఎన్.అంజయ్య, లోక్‌అదాలాత్ సభ్యులు జి.నాగేంద్రమ్మ బాలేశ్వర్ పాల్గొన్నారు.



ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వెంకటమ్మ అన్నారు.మండలంలోని జైకేసారం గ్రామంలో వికలాంగులకు రాయితీ బస్సుపాస్‌లపై బస్సుపాస్ మేళాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.వికలాంగులకు 50 శాతం రాయితీ ఇవ్వడం జరగుతుందన్నారు. ప్రజలు శుభకార్యాలకు,ఇతర అవసరాలకు ఆర్టీసీ బస్సులను వాడుకోవాలని కోరారు. జై కెసారం గ్రామంలో 20 మందికి బస్సుపాస్‌లు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బస్సుపాస్ మేళా ఇన్‌చార్జి రామచంద్రం, సర్పంచ్ కొర్పూరి సైదులు,వార్డు సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలందరూ చైతన్యవంతులు కావాలి



నవతెలంగాణ-రామన్నపేట

మహిళలు అందరూ చైతన్యవంతులై మహిళా సాధికారత సాధించడానికి కృషి చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు.సుమధుర ఫౌండేషన్ సహకారంతో, హ్యాండ్ ఇన్హ్యాండ్ ఇండియా నిర్వహణలో మండలంలోని ఇస్కిల్లా గ్రామంలోని కమ్యూనిటీహాల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి, స్వీయ అభివృద్ధి చెంది, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని తెలుసుకొని అర్హులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. మహిళలు ఆత్మగౌరవంగా ఉండి, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఉండి ఎదురయ్యే సమస్యలను, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాలని, సరైన ఆహారపు అలవాట్లు అలవర్చుకొని పోషకాహారాన్ని తీసుకొని, ఆరోగ్యంగా ఉండాలన్నారు.చిన్నారులు, మహిళలు లైంగిక దాడులను, భౌతిక దాడులను ధైర్యంగా ప్రతిఘటించి, జీవితంలో ముందుకు వెళ్ళాలని, మహిళలు, చిన్నారుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటరున్ ను తెలుసుకోవాలన్నారు. సఖి సెంటర్ సేవలను వివరించారు. మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు వెళ్ళాలని, విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగ పర్చుకోవాలన్నారు. సుమధుర ఫౌండేషన్ ముఖ్య అధికారి జీవన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలను సద్వినియోగ పర్చుకోవాలని, త్వరలో అనేక సమాజహిత కార్యక్రమాలు చేపట్టి మహిళా చైతన్యం, మహిళా సాధికారతకు కృషి చేయనున్నట్లు తెలిపారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్ నిర్వాహకులు జాన్ క్రిష్టోఫర్ మాట్లాడుతూ ఈ సేవలను చుట్టు ప్రక్కల ఉన్న 5 గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలలోని మహిళలు సద్వినియోగ పర్చుకొని, ఉపాధి పొంది స్వయం ఉపాధిని పెంపొందింప జేసేలా కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్సు లో శిక్షణను అందిస్తున్నామని, (టైలరింగ్) విభాగంలో శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేలా వారికి ఉపాధి పొందేలా కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, సూపర్‌వైజర్ హేమలత,సర్పంచ్ బందెల యాదయ్య, సుమధుర ఫౌండేషన్ మేనేజర్ విజయ్, పోస్టాఫీస్ బ్రాంచి మేనేజర్ శివప్రసాద్, ఇస్కిళ్ల గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వరూప, జనంపల్లి సెక్రెటరీ రమాదేవి, ఇస్కిళ్ల ఉపసర్పంచ్ యాదిరెడ్డి, హ్యాండ్ ఇన్‌హ్యాండ్ నిర్వాహకులు మేనేజర్ కిషోర్ పాట్నా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రశాంతిరెడ్డి, రాజేందర్, కల్పన, మారో ండేయ, మహిళాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల శశాంక్‌గౌడ్‌కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 48 వేల రూపా యల చెక్కును గ్రామశాఖ అధ్యక్షుడు బర్ల నాగార్జున్ శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎండి సలీం, కొంపెల్లి సత్తయ్య, కాడిగళ్ల యాదయ్య,గొల్ల అరుణ్,శేఖర్,శంకరయ్య, ఖలీం,చందు,మహేష్, సురేష్, యాదయ్య,బీరప్ప,సాయి తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులకు పేర్ల నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో శనివారం 5వ వార్డు క్రాంతినగర్‌లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులకు పేర్ల నమోదు కార్యక్రమం మీసేవ నిర్వాహకులు పటేల్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కోసం ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.రూ.5లక్షల వరకు ఆరోగ్యబీమా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల కల్పన, చింతకింది కీర్తి, బడుగు జహంగీర్,వత్తిరామలు, ఎలగందుల రమేశ్, కుడికాల మురళి, పస్తం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కనికరం లక్ష్మయ్య కుటుంబసభ్యులను శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య,పార్టీ నాయకులు లక్ష్మయ్య, బాలస్వామి ,గణేష్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో భారీ వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం పూర్తిగా చల్లబడ్డది.పలుచోట్ల విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలిగింది.భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.జిల్లాలో మూడు రోజుల పాటు నామమాత్రంగా చిరుజల్లులు కురిశాయి.జిల్లా కేంద్రంమైన భువనగిరిలోని లోతట్టు ప్రాంతాల్లో నీరొచ్చి చేరింది.

ఆలేరుటౌన్ : మండలకేంద్రంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది ఈదురుగాలులతో మెరుపులతో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడింది.ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా పట్టణ ప్రజలు ఇండ్లకు పరిమితమయ్యారు.సీసీ రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా వర్షం నీరు నిలిచింది. విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఇబ్బంది తలెత్తింది. వర్షానికి ఈదురుగాలులకు చేతికొచ్చిన పంటలు దెబ్బతింటాయని రైతులు వాపోయారు. ఈదురుగాల వర్షానికి మామిడి తోటల్లో మామిడికాయలు రాలి పోయాయి.



భువనగిరిలో...

గుండెపోటుతో రైతు మృతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

గుండెపోటుతో రైతు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని రాయగిరి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సాధమైన యాదగిరి (75), ఇతనికి నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఇతనికి వంశపరంగా వచ్చిన 2.27 ఎకరాల భూమి ఉంది.వ్యవసాయం చేసి బతుకుతున్నాడు .కాగా ఇతను భూమి ఇటీవల ట్రిబుల్ ఆర్ కింద భూమి పోతుందని బాధపడ్డాడు.రాయగిరి రైతులందరూ కలిసి హైకోర్టులో పిటీషనర్‌గా చేరాడు.భూమి పోతుందనే బాధతో గుండెపోటుతో మృతి చెందాడు.

యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న శ్రీగణపతి సచ్చిదానందస్వామి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రిలో నాడు దత్తపీఠం పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకున్నారు.గర్భాలయంలో స్వయంభువు లక్ష్మీనర్సింహస్వామికి ప్రత్యేకపూజలు చేశారు.శనివారం ఉదయం ఆలయానికి చేరుకోగానే దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆలయ అధికారులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామికి ఆహ్వానం పలికారు.ఆలయం వద్ద అర్చకులు, అధికారులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఆ తర్వాత యాదాద్రి ఆలయ నిర్మాణం, పరిసరాలను శ్రీ సచ్చిదానంద స్వామి పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పనిగిరి గ్రామ శివారులో ఉన్న బంధం మైసమ్మ గుడి దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన శనివారం జరిగింది. ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన సుంచు నరసింహ (32) అత్తగారి ఊరు తుంగతుర్తి గ్రామంకు పెళ్లి తొండ గ్రామానికి తిరిగి వెళుతుండగా పనిగిరి గ్రామ శివారులో ఉన్న బంద మైసమ్మ గుడి దగ్గర కల్వర్టును ఢీకొన్నాడు. తలకు బలమైన గాయము తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. అతని భార్య ఆరు నెలల గర్భవతి కావడం గమనవహారం. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులను పాఠశాలకు పంపేముందు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఏ.హనుమంతరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల దాడి జరుగుతున్న సంఘటనలను వివరించారు. చిన్నపిల్లలు పాఠశాలకు పంపే టప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్లయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ-రామన్నపేట

కడవరకు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి చివరిదాక నికార్సైన కమ్యూనిస్టుగా బ్రతికిన నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు.పార్టీ సీనియర్ నాయకులు మునికుంట్ల ఎల్లయ్య ద్వితీయ వర్థంతి సందర్భంగా శనివారం ఆయన స్మారకస్థూపానికి పూలమాలవేసి జోహార్లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గీత



కార్మికుల సమస్యలపై ఉమ్మడి జిల్లాలో అనేక పోరాటాలకు సారథ్యం వహించి, అనేక మంది పేదలు వ్యవసాయకూలీల పక్షాన నిలబడి ఉద్యమాలు నిర్వహించారన్నారు.నిత్య అధ్యయన శీలిగా, మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేసి అనేక మంది కార్యకర్తలను తయారు చేశారన్నారు.ప్రస్తుతం ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాదంపై ఉద్యమించడమే ఎల్లయకు మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి, భావండ్లపల్లి బాలరాజు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, పాల్వంచ జగత్, మునికుంట్ల లెనిన్, పిట్టల శ్రీను, గొరిగె సోములు, బావండ్లపల్లి సత్యం, శంకరమ్మ, అనిత, బాబుచారి, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన భక్తాంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు.రెండు రోజులుగా జరుగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా హోమాలు నిర్వహించి, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలు చేశారు.తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ భక్తాంజనేయస్వామి ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొణతం యాకుబ్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్ దబ్బేటి విజయరమేష్, కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, సింగిల్ విండో చైర్మెన్ కంచర్ల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి, రైతుబంధు సమితి మండల, గ్రామ అధ్యక్షులు కొండా సోంమల్లు, దబ్బేటి రమేష్, కల్వల ప్రకాష్‌రాయుడు, దబ్బేటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఆలయ అర్చకుడు పందిల్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గణపతి, నవగ్రహ వాస్తు, పూజ మండపారాధన, పూజలు బలిహరణం, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయచైర్మెన్ వనం సత్తయ్య, ఉపాధ్యక్షుడు మొగిలి లింగయ్య, సహాయకార్యదర్శి తాటిపాములస్వామి, కోశాధికారి ఠాకూర్ బలరాంసింగ్, గంజి రంగయ్య, రావీటి సతీష్, జువ్వగోని మధు, దేవరకొండ ఉపేంద్రాచారి, గోధుమల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు షీ టీం ఉపయోగాలు,సైబర్‌నేరాలపై అవగాహన తప్పనిసరి అని తుంగతుర్తి ఎస్ఐ డానియల్‌కుమార్ అన్నారు.శనివారం ఎస్పీ రాజేంద్రప్రసాద్, డీఎస్పీ నాగభూషణంల ఆదేశాల మేరకు తుంగతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో షీ టీమ్స్ గురించి, సైబర్‌నేరాలపై, మానవ అక్రమ రవాణా గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు విద్యార్థినులు చెడు వ్యసనాల బారిన పడకుండా, అవసరమైన ఆత్మరక్షణ విద్యలను నేర్పాలని ఉపాధ్యాయులకు వివరించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.సోషల్ మీడియా, సెల్‌ఫోన్ల వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండు నాయక్,తుంగతుర్తి ఏఎస్ఐ రామ్ కోటి,షీ టీం సిబ్బంది కానిస్టేబుల్ శివరాం, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలత,వైస్ ప్రిన్సిపాల్ షేక్‌హసీనా, ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర నాయక్,స్రవంతి,రమేష్, రవి, తుంగతుర్తి స్టేషన్



సిబ్బంది మురారి సైదులు, సతీష్, నరేందర్, విజయ్, కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య, గోపయ్య, చారి ,గురులింగం, నాగార్జున, కృష్ణ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ నిర్లక్ష్యమే పేపర్ లీకేజీ

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రాల లీకేజీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే పేపర్ లీకేజ్ కు కారణమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆరోపించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీరు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్‌లైన్‌తో ఉద్యమం కొనసాగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగులు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు పడగానే విద్యార్థులు, నిరుద్యోగులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్నారన్నారు. హైదరాబాదులో నివాసం అంటూ రేయింబగలు కష్టపడి చదువుకున్నారని, నేడు పరీక్షలు రద్దు కావడంతో వారు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకపోవడం వల్లే 2016లో, 2023 లో నష్టపత్రాల లీకేజీ జరిగిందని, వీటన్నింటిపె సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు, ఉద్యోగులకు, కార్మికులకు కేసీఆర్‌కు నమ్మకం సన్నగిల్లిందన్నారు. అందర్ని మోసం చేస్తున్నారని విమర్శించారు.ఒకప్పుడు రైతుల, చేనేతల ఆత్మహత్యలు చూసామని, నేడు వారితోపాటు ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం మరొకటి లేదన్నారు.ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల మండల యువజన కాంగ్రెస్ కన్వీనర్ మహమ్మద్ జానీ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, మండల కాంగ్రెస్ నాయకులు మేడి శంకరయ్య, బట్టే కృష్ణమూర్తి, నోముల లింగస్వామి, మహ్మద్,ఇంతియాజ్, గాదె నర్సింహ, ఉత్తటూరు గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి మల్లేష్, తుర్కపల్లి గ్రామఅధ్యక్షులు జాన్‌రెడ్డి, పాల్గొన్నారు.



గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు శాఖా గ్రంథాలయానికి ఐఐటీ, ఎన్ ఐటీ, గేట్, ఐఈఎస్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను శనివారం మోత్కూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గాదె వెంకటేశ్వర్లు కుమారుడు గాదె వెంకట దశరథ అందజేశారు.స్టడీ మెటీరియల్‌తో పాటు ఇంటర్మీడియట్ భౌతిక, రసాయనిక, వేద గణిత పుస్తకాలను గ్రంథాలయ చైర్మెన్ కోమటి మత్స్యగిరికి అందజేశారు.రూ.8 వేల విలువ కలిగిన స్టడీ మెటీరియల్‌ను గ్రంథాలయానికి అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి చిలుకమర్రి బాబుచారి, హరినాథ్ పాల్గొన్నారు.

మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సతీష్‌గౌడ్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్ట విజయకుమార్‌గౌడ్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ ఆత్మకూర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చౌగోని సతీష్‌గౌడ్ ను నియమించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం మల్లేష్,సోమన్న,జెర్రిపోతుల సైదులు, పల్సా వెంకటేష్,గుణగంటి సతీష్, కట్ల సతీష్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ దోషులను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గ్రూప్-1 పేపర్ లీకేజీ దోషులను వెంటనే అరెస్టు చేయాలని సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వ తీరును నిరసిస్తూ శనివారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యరెడ్డి మాట్లాడుతూ లక్షలాది నిరుద్యోగ యువత ఆశలను నీరుగాచుతూ లీకేజీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆరోపించారు.సీఎం కేసీఆర్ కు నిరుద్యోగుల ఉసురు తలుగుతుందన్నారు.అనంతరం ఏవో శ్రీదేవికి బీజేపీ నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యాక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా, అసెంబ్లీ కన్వీనర్లు కర్నాటి కిషన్, కాపా రవికుమార్, కనగల నారాయణ, పట్టణ అధ్యక్షుడు అబీబ్, జిల్లా నాయకులు తుక్కని మన్మథరెడ్డి, చలమల నర్సింహ,పల్స మల్సూర్ కట్కూరి కార్తీక్, పగిళ్ళ సుశీందర్‌రెడ్డి,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమపథకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమపథకాలను అర్హులకు ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన వారికే ఇస్తుండడం సరికాదన్నారు.రేషన్‌డీలర్ల నియామకం కూడా అధికార పార్టీకి చెందిన వారికే రావడం దారుణమన్నారు.ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనపై ఎమ్మెల్యే స్పందించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

టీఎస్పీఎస్సీ నిర్వహిస్తున్న పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభాభాయి డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.స్థానిక ఎమ్మెల్యేకు పార్టీ చేరికలు,ఫంక్షన్ల మీద ఉన్న సోయి పేపర్ లీకేజీ విషయంలో లేదన్నారు.యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించిప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి నిరుద్యోగుల గురించి,వారికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి కొన్నేండ్లుగా అహర్నిశలు కష్టపడి ఉద్యోగాల కోసం ప్రిపేరవుతుంటే పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులు, రేయింబవళ్లు ఒకపూట భోజనం చేస్తూ,అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొని,కష్టపడి ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతుంటే... వారికి అన్యాయం చేయాలని చూసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ కవిత లిక్కర్ విషయంలో మాట్లాడిన ప్రజాప్రతినిధులు ఇప్పుడెందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.

లింగమంతులస్వామి దేవాలయ నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఉన్న గంగభావని మాత, లింగమంతుల స్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, సర్పంచ్ లీల అప్పారావు, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మల్లెల పుల్లయ్య, కనగాల నాగేశ్వరరావు, చిర్ర ముత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షులు సతీష్, నాయకులు నిరంజన్, మల్లెల పిచ్చయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 23న గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగే ఐఎఫ్టీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు మస్తాన్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని చీదెల్ల గ్రామంలో జిల్లా సభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోడీ పాలనలో దేశ ప్రజలకు చేసిందేమీ లేదని, పైగా హామీలను విస్మరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కామల్ల కవిత, నాగరాజు, జంపాల వెంకన్న, రాంబాబు, బూబమ్మ, జానమ్మ, వెంకటరమణ, గోపి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ కారకులను శిక్షించాలి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్
నవతెలంగాణ-మర్రిగూడ



టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్‌కు కారకులైన వారిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకుని కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడటం సరికాదన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించి, నష్టపోయిన నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మర్రిగూడ మండల పార్టీ కన్వీనర్ దోమల వెంకన్న, గట్టుప్పల్ మండల కన్వీనర్ నెట్టు శ్రీకాంత్, జిల్లా నాయకులు పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య,. కొట్టాం జంగయ్యదేవరకొండ సత్తయ్య, కాటగోని ముత్యాలు, పల్లె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జలాశయంలో నీటికుక్కల సందడి

● నీటి కుక్కలకు, గ్రామసింహాల మధ్య పోరు
నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జున సాగర్ జలాశయంలో అరుదుగా కనిపించే నీటి కుక్కలు దర్శనం ఇచ్చాయి. నీటి కుక్కలు రిజర్వాయర్‌లోని ఎర్త్ డ్యామ్ వీఐపీ ఘాట్ సమీపంలో దర్శనమిచ్చాయి. అరుదుగా కనిపించే ఈ జంతువులు నీటిలో ఉండే చేపలను ఆహారంగా తీసుకొని నీళ్లలోనే జీవిస్తాయి. నీళ్ల లోపల ఈదుతాయి, నీళ్ల లోపల, నీళ్ల బయట జీవిస్తాయి. నీటి కుక్కల జాతి చాలా వరకు కనుమరుగైందని, కొన్ని మాత్రమే అక్కడక్కడ సంచరిస్తూ కన్పిస్తాయి. జలాశయం నుండి నీటి కుక్కలు బయటికి రావడాన్ని గమనించిన గ్రామ సింహాలు నీటి కుక్కలను వెంబడించడంతో నీటిలోకి జారుకున్నాయి. కొద్ది సేపు నీటి కుక్కలకు, గ్రామ సింహాల మధ్య పోరు కొనసాగింది. అనంతరం నీటి కుక్కలు తిరిగి జలాశయంలో కి వెళ్లిపోవడంతో గ్రామ సింహాలు వెనుదిరిగాయి.

ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పండుగలా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ముందు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌కుమార్, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్, అంగోతు బగువాన్ నాయక్, కార్యదర్శి దాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పకడ్బందీగా నిర్వహించాలి

● ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి
నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు(ఫీల్డ్ అసిస్టెంట్లు) గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, పనుల్లో అవకతవకలు జరగకుండా పకడ్బందిగా నిర్వహించాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వీ.మోహన్‌రెడ్డితో కలసి క్షేత్ర సహాయకులకు ఉచిత మొబైల్, సీమ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభమైనందున ఉపాధి కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలో 200ల మందికి పైగా పనులకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి ఈసీ దశరధరెడ్డి, టీఏలు గిరిబాబు, రవి, కృష్ణయ్య, అలివేలు, కంప్యూటర్ ఆపరేటర్‌లు సరిత, చైన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, యాదయ్య, గోపయ్య, సక్రు, అనిత, జ్యోతి, స్వాతి, జానయ్య, దేవయ్య, దశరధ, శ్రీనివాస్, రామయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి జయంతి

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో దివంగత నేత పెద్దవూర సర్పంచ్ కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి జయంతి వేడుకలు కేవీబీఆర్ యువసేన అహ్వానం మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీబీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండలం ఎంపీపీ భగవాన్‌నాయక్, వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కేవీ. రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు ఆర్.కె, రమేష్ జి, రామావత్ మంగ్త నాయక్, ఆదాసు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 476 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 14,935 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 14,459 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. 476 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ విద్యార్థులు 412 మంది, ఒకేషనల్ విద్యార్థులు 64 మంది ఉన్నారు.

భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ధరణి పోర్టల్లో ధరఖాస్తు చేసుకున్న రైతుల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని దేవరకొండ ఆర్డీఓ గోపిరాం అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఫైళ్లను,ధరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ పనుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎ.అంజనేయులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

28, 29 తేదీల్లో బీసీల మహ ధర్నాలు, దీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల గణన చేపట్టాలని, చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్లతో ఢిల్లీలో ఈనెల 28న మహా ధర్నా, 29న బీసీల జనగణ దీక్షను చేపట్టాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన చేపడతామని మాట ఇచ్చి బీజేపీ ప్రభుత్వం నేడు ఇచ్చిన హామీని విస్మరిస్తుందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలై మూడు రోజులు కావొస్తున్న ఆదాని, రాహుల్ గాంధీల రాగం తప్ప, బీసీల సమస్యలపై పార్లమెంటులో కనీస చర్చ జరగడం లేదని, చేయాల్సిన అధికార పక్షం చెయకపోతే, అడగాల్సిన ప్రతిపక్షాల అడగడం లేదని తెలిపారు. బీసీలు అంటే అన్ని పార్టీలకు చిన్న చుపైందన్నారు. ఈ నెలలో 28, 29 తేదీలలో జరిగే బీసీల ఉద్యమానికి బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్, అంజియాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాలివానకు నేలకొరిగిన మిర్చి పంట

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గురువారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన గాలివాన అకాల వర్షానికి రైతు సాగు చేసిన మిర్చి పంట మొత్తం దెబ్బతిని నేలకొరిగింది. కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో సుమారు 50 మంది రైతులు ఎకరాకు రెండు లక్షలకుపైగా పెట్టుబడులు పెట్టి 70 ఎకరాలకుపైగా ఈ ఏడు రైతులు తేజ రకం మిర్చి పంటను సాగు చేశారు. ఇందులో కొంతమంది రైతులు ముందస్తుగా ఆరుద్ర కార్తిలో కొంత పంటను సాగు చేయగా ఆ మిర్చి పంట మొదటి కాపు దిగుబడి పంట తీసుకోగా మరి కొంత మంది రైతులు చివరి దశలో నవంబర్, డిసెంబర్ నెలలో మిర్చి పంటను సాగు చేశారు. ఇప్పుడు ఆ మిర్చి పంట పూత, పిందె కాపు దశకు వచ్చింది. పంట దిగుబడి బాగా వస్తుందని ఆశించిన రైతన్నలకు నిరాశ మిగిల్చింది. గాలివాన కారణంగా మిర్చి పంట మొత్తం నేలకొరిగి పోవడంతో మిర్చి సాగు ఖర్చులు కూడా ఎల్లని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులందరూ అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంది. అధికారులు ఒకసారి వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు రైతులు కోరుతున్నారు.

స్వరక్షా డే

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి అంగనివాడి సెక్టారు పరిధిలోని హిల్ కాలనిలో రేండు, మూడు సెంటర్లలో శనివారం స్వరక్షా డేను అనుముల ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియాబేగం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రోజు ప్రతి స్కూల్లో ను, కాలేజీలలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్లు రాజేశ్వరి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

హలియా : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అనుముల పరిధి జెడ్పీహెచ్ఎస్ హాలియా, కొత్తపల్లి 1, 2 అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం స్వరక్ష డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మావతి, ఆరో వార్డు కౌన్సిలర్ సుధారాణి, సూపర్వైజర్ రమాదేవి, గ్రామ ఉపసర్పంచ్ రామంజిరెడ్డి, పాఠశాల హెచ్ఎం ర్యూన్సీ, టీచర్స్ శారద, సూర్యకాంతం, విజయలక్ష్మి, మాధవి, సునీత, జ్యోతి, వెంకటేశ్వర్లు, వజ్రమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. చిట్యాల ఎఎస్ఐ జానారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని అశోక్ (25) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి శనివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన బైకాని అశోక్ (25) మద్యానికి బానిసై పని పాట లేకుండా తిరుగుతుండగా కుటుంబ సభ్యులు మందలించారు. దీనిని తట్టుకోలేక శుక్రవారం పురుగుల మందు తాగి సోదరునికి లోకేషన్ ను వాట్సప్ ద్వారా పంపించాడు. అతనిని వెతికి వెంటనే నార్కట్‌పల్లి వద్ద గల కామినేని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని మరో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శనివారం మృతి చెందాడు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎ ఎస్సై జానారెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

నవతెలంగాణ-కేతపల్లి



రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందిన సంఘటన కేతపల్లి మండలంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై చీకటిగూడెం గ్రామ సమీపంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు దోప్పలపూడి శ్రేయాష్ కారు నడుపుతుండగా, ఆ కారులో కరణం ప్రీతి, చేకూరి సరిత, దివి పద్మావతి, దీవి విశ్వవిక్యాత్ లు ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న కారును మార్గమధ్యలో కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామం వద్దకు రాగానే, సుమారు 12.45 గంటలకు, గుర్తు తెలియని వాహనం సూర్యాపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తూ అతివేగంగా కారును ఢీకొట్టింది. కారు పల్టీలు కొట్టగా కారులో ఉన్న కరణం ప్రీతి(21) తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మరణించింది. కారులో ఉన్న వారికి రక్త గాయాలు అయ్యాయి. కేతపల్లి ఏఎస్ఐ ఎన్. శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ఎల్ఈడీ బల్బుల కంపెనీ ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అక్షర గ్లో ఎల్ఈడీ బల్బుల తయారీ కంపెనీ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక సాగర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర గ్లో ఎల్ఈడి బల్బుల తయారీ కంపెనీ వారు ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ గ్లో ఎల్ఈడి బల్బుల తయారీ కంపెనీ వారు నూతన టెక్నాలజీతో రిమోట్ ఆన్ ఆఫ్ సిస్టం పద్ధతిలో అన్ని రకాల బల్బులను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. కంపెనీ ఫౌండర్ డైరెక్టర్ బీ.సాంబిరెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీలో తయారు చేసేటటువంటి అన్ని రకాల విద్యుత్ బల్బులు లైట్లను నాణ్యతతో అతి తక్కువ ధరలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రెండు సంవత్సరాల వారంటీ సౌకర్యం కూడా కలదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పీటీసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గడ్డం శ్రీరాములు, మైనంపాటి వెంకటరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఆర్ జగన్ నాయక్ , మాజీ కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి వేమన్ రెడ్డి ,ఉపసర్పంచ్ ఏ కుల సురేష్ గంధం సురేష్ మంగయ్య నాయక్, సుధాకర్, జాగటి భాస్కర్, ఖదీర్, సేవ, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మెదడుకు మేత

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

పుస్తక పఠనం విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు మేధస్సును పెంచుతుందని వాసవి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నాపై వందిరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన అధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమిక పాఠశాలలకు 13వందల పుస్తకాలు,మూడు అల్మారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గోర్ల సైదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. శ్రీనివాసరావు, కే.మున్నా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

దేవాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని మాచనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన రూ.40 లక్షల నిధులతో శ్రీ రామాలయం, శ్రీ చెన్న కేశవ దేవాలయాల పనులకు శనివారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోలి దశరథరెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దశరథ, మార్కెట్ కమిటీ డైరక్టర్ దిలీప్ కుమార్, యాదగిరిరెడ్డి, వార్డు మెంబర్ జోగు జానయ్య, కుందూరు లింగారెడ్డి, తుమ్మల బక్కరెడ్డి, దర్శనం శ్రీను, కొండేటి నర్సిమ్మ, దర్శనం నాగయ్య, కొండేటి సంజీవ, బొప్పని శ్రీను, గొడుగు రమేష్, పగిళ్ల మహేందర్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్‌ను తొలగించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీరుపారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షల పత్రాలను లీక్ చేయడంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డిని ఆ పదవి నుండి వెంటనే తప్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లీకేజీలకు పబ్లిక్ కమిషనర్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు పులకర ఆంజనేయులు, ఈదులకంటి కైలాసం, కటుకూరి లింగస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి శనివారం మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామంలోని మరియామాత జాతరకు హాజరై, చర్చి పాస్టర్‌తో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ కొంక చిన్నయ్య, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దం నరసింహగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, నక్క తిరుపతయ్య, ఇజ్రాయిల్, ప్రశాంత్, నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జిల్లా శంకర్, శ్రీశైలం, చర్చి కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

గుడి చైర్మెన్ పదవికి మాధవరెడ్డి రాజీనామా

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం గుడి చైర్మన్‌గా కొనసాగుతున్న నాయిని మాధవరెడ్డి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పూజారి తమ వస్త్రాన్ని శివలింగంపైన వేసి దుస్తులు మార్చుకునే వీడియోలు తీయించి గుడి ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కమిటీ ఓ సభ్యుడు మీడియా మాధ్యమాల్లో పంపడం జరిగిందని దీనికి తానే బాధ్యత వహిస్తున్నానని ప్రతి ఒక్కరు కూడా తనను క్షమించాలన్నారు. ఈ సందర్భంగానే తన పదికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద వెంకటయ్య, బుచ్చిరెడ్డి, గంట శ్రీను, కోట్ల జగదీష్, గిరి ,అశోక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చిట్యాల

హెల్ప్ ఏజ్ ఇండియా మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో వృద్దులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, ఉప సర్పంచ్ సుర్గి లింగస్వామిగౌడ్, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, చౌటుప్పల్ మండల సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మనిమద్దే వేణు, డాక్టర్ మన్నే సందీప్, బండారు నాగరాజు, సిలివెరు రాజు, వర్కాలా వెంకటేశం, మైండ్ ట్రీ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం తానేదార్ పల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి కర్నాటి అంజయ్య కుమార్తె వివాహానికి శనివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు ఆకుల రఘుమయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు స్వరక్షణపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

నేటి పురుషాధిక్య సమాజంలో బాలికలు చదువుకొని ఆత్మస్థైర్యంతో, గుండె నిబ్బరంతో అన్ని రంగాలలో ముందుండి, అబ్బాయిల కంటే ఎందులో తీసిపోమని నిరూపించాలని కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ ఐసీడీఎస్ అధికారిణి సరళ అన్నారు. శనివారం మండలంలోని అజ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు చదువు, స్వ రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కౌమార దశలో బాలికలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చదువుతో బాల్య వివాహాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.శ్రీధర్‌రావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ తారకమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, రాజేశ్వరి, విజయ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దొమ్మట బుచ్చమ్మ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,బీర్ల ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన వేలం

- బిడ్డర్ల నుండి విశేష స్పందన
- సమకూరిన రూ.9.25 కోట్ల ఆదాయం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎదురుగా నెలకొల్పిన రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ లో ఓపెన్ ప్లాట్ లు,పాక్షిక నిర్మాణ గృహాల విక్రయాల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన నాల్గవ రోజుల భౌతిక వేలం ప్రక్రియ శనివారం సాయంత్రం ముగిసింది. నాల్గవ విడత వేలం లో 133 ఓపెన్ ప్లాట్ లు,253 గృహాలకు నిర్వహించిన మూడు రోజుల వేలం ప్రక్రియ లో బిడ్డర్ లు 71 ఓపెన్ ప్లాట్ లు 33 పాక్షిక నిర్మాణ గృహాలు కొనుగోలు చేశారు. దీంతో ప్రభుత్వానికి 9కోట్ల 25 లక్షల 51 వేల రూపాయల ఆదాయం సమకూరుతుంది. శ్రీ వల్లి టౌన్ షిప్ లో సుమారు రెండు కోట్ల 70 లక్షల రూపాయలు వెచ్చిస్తూ విశాలమైన రోడ్లు, విద్యుత్, నీటి వసతి, డ్రైనేజీలు, ఎస్.టీ.పీ వంటి సౌకర్యాలను కల్పించేందుకు పనులు చురుగ్గా సాగుతుండటం తో ఔత్సాహికులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. ప్రభుత్వమే లేఔట్ చేసిన వెంచర్ కావడం, ఎలాంటి చిక్కులు లేకుండా ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పరచడం, ప్రభుత్వం చదరపు గజానికి ప్రారంభ ధర ఆరు వేల రూపాయలుగా నిర్ణయించగా వేలంలో ఎక్కువ సంఖ్య లో బిడ్డర్ లు పాల్గొని ప్లాట్లు దక్కించుకున్నారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, బిడ్డర్ల నుండి ఈ.ఎం.డీ ధరావత్తు పది వేల రూపాయల డీ.డీ ని స్వీకరిస్తూ, టోకెన్లు, దరఖాస్తు ఫారాలు అందించారు. ముందుగా ప్రకటించిన మేరకు శ్రీ వల్లి టౌన్ షిప్‌లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి స్పష్టమైన భరోసా కల్పించారు. వేలంలో పాల్గొని ప్లాట్లు దక్కించుకున్న వారికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. వేలం ప్రక్రియలో గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్ కుమార్, సీపీఓ బాల శౌరి, రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ మేనేజర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రాసన కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆగ్రామ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్ హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే బాలామృతంను చిన్నారులకు తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగస్వామి, ఏఎన్ఎం పార్వతి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ ఆశ కార్యకర్త జ్యోతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కట్టంగూర్

సమస్యల పరిష్కారం కోసం సెర్ఫ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో పోరెల్ల సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి, కార్యదర్శి గద్దపాటి నగేష్,ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన కోశాధికారి కంచర్ల సుజాత, సంయుక్త కార్యదర్శి కడారి జ్యోతి పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ పార్టీ తీదేడు గ్రామ యూత్ అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్-శివ సంధ్య వివాహ వేడుకలో శనివారం పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,బాదేపల్లి నీరంజన్ గౌడ్,మర్రు రామారావు,ఉలుపాల పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కునూరు గ్రామఅధ్యక్షునిగా అశోక్‌గౌడ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని కునూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షున్ని కాంగ్రెస్ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కూనూరు గ్రామఅధ్యక్షునిగా భూషగంపల అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా బుగ్గ జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా ముచ్చుసాయి, కార్యదర్శిగా మరిపల్లి నాగరాజు, కోశాధికారిగా పాశం ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కోర్ కమిటీ నాయకులు మాట్లాడుతూ భువనగిరిలో ఎమ్మెల్యేగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ బలోపేతం కోసం , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు పోరాటం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు పాశంశివానంద్, నానంకృష్ణ, తంగళ్ళపల్లి శ్రీనివాస్, వల్లందాస్ ఆదినారాయణ, చిక్కుల వెంకటేశం,నాయకులు నుచ్చు నాగయ్య యాదవ్, పాశంజహంగీర్, ఎండి ఖాజామియా, బుగ్గ రామయ్య, పాశం ఉప్పలయ్య, నుచ్చు రాములు, గడసందుల ఆంజనేయులు, పాశం సాయిలు, పాశం నవీన్, పాశం రాములు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిట్యాల చంద్రయ్య కుటుంబ సభ్యులను టీపీటీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శనివారం పరామర్శించారు.50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాకీ లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి విష్ణుమూర్తి ,బీర్ల ఫౌండేషన్ సభ్యులు బందారపు మధు ,బలవంతుల అశోక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో మృత్యుంజయ మహాలింగా ప్రతిష్ఠ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అదనంగా శివ మహదేవ పరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శాస్త్రబద్ధంగా శివ పంచాయతన రీతిలో మృత్యుంజయ మహాలింగ ప్రతిష్టతో పాటు 108 శివలింగాలు, పార్వతీదేవి, గంగా భవాని, సిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యస్వామి, సూర్య భగవానుడు, అయ్యప్ప స్వామి ,నందీశ్వర దేవతామూర్తుల ప్రతిష్ట మంత్రోచ్చారణలతో ,ప్రత్యేక పూజలతో నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రత్యేకమైన పూజలు, హెూమాలతో పంచ గవ్యాభివాసంలతో లింగం వీరభద్ర కవి, నవరత్నం దంపతుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు రాకేష్ శర్మ, రాధాకృష్ణమాశాస్త్రి, రాదయ్యాచార్యులు, రామాంజనేయ శర్మ ,వెంకట శర్మలా సహకారంతో దేవతామూర్తుల ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవముగా నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లింగం వీరభద్ర కవీ , ఎం .శివశంకర్, ఎం .కిషోర్ బాబు, కర్నాటి లింగారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కంకణాల ప్రవీణ్ రెడ్డి,నాగేశ్వరరావు, వివి సీతారామారావు, సిహెచ్ .రాధాకృష్ణ ,చామర్తి విశ్వనాథ శాస్త్రి, ఎం నారాయణరెడ్డి, వీవీ. సాంబశివరావు, రేమెళ్ళ నారాయణమూర్తి, ఎం.హనుమంతరావు, త్రిమూర్తులు మిహిర ప్రియ, నల్లగొండ ఎల్లయ్య, అనిల్ కుమార్ దంపతుల, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గరికి గాయాలు

నవతెలంగాణ-మర్రిగూడ

రెండు ఎదురెదురు బైకులు ఢీకొని పలువురు క్షతగాత్రులు అయిన సంఘటన శనివారం సాయంత్రం మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి గ్రామానికి చెందిన కొత్త శివ, రాజు తమ ద్విచక్ర వాహనంపై మర్రిగూడ నుండి ఎర్రగండ్లపల్లి వైపు వెళుతుండగా అదే గ్రామానికి చెందిన ఎర్రెడ్ల ముత్తయ్య ఆయన భార్య ముత్తమ్మ ద్విచక్ర వాహనంపై ఎర్రగండ్లపల్లి నుండి మర్రిగూడ వైపు వస్తుండగా ఎర్రగండ్లపల్లి సమీపంలోని పూరేను గుట్ట మూలమలుపు వద్దకు రాగానే రెండు బైకులు ఒకదానికొకటి డీ కొనడంతో పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం మాల్ పీపుల్ ఆస్పత్రికి తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పోటా పోటీగా నాటక ప్రదర్శనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు పోటా పోటీగా జరుగుతున్నాయి. శనివారం 9వ రోజు ప్రదర్శనలను అతిథులు గాయత్రీ జ్యోతిష సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పుల్లాభట్ల వెంకటలక్ష్మి నారాయణ శర్మ, పారిశ్రామిక వేత్త వింజం రాజేంద్రప్రసాద్, దాసి జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు గ్రహీత పిట్టంపల్లి సుదర్శన్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శ్రీ దుర్గా భవాని నాట్యమండలి తెనాలి వారిచే జై శ్రీ కళ్యాణ శ్రీకృష్ణ పద్య నాటకం, మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్ వారిచే ఉన్నది ఒక్కటే జీవితం సాంఘిక నాటికలను ప్రదర్శించగా పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై వీక్షించారు.

ఇంటర్ పరీక్షకు14 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిన్న నారాయణపురంలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 14 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టీ.రమ పేర్కొన్నారు. మొత్తం 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా 236 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.